ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

సోమవారం, ఫిబ్రవరి 10, 2014

13 వ శా. స. XII – IV సమావేశం, వాల్యూం -- IX నంబరు -- 1

శక సంవత్సరం – 1935, మాఘం – 21

**MONDAY, THE 10th FEBRUARY, 2014**

**13 L.A. XII - IV SESSION, VOL— IX No. - 1**

**21 - Magh, 1935 - S.E.**

#


శాసన సభ సచివాలయం

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు – 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

## ఆంధ్రప్రదేశ్ శాసన సభ

### ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ నాదెండ్ల మనోహర్ |
| ఉప సభాపతి | : | శ్రీ మల్లు భట్టి విక్రమార్క |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ పి. కిష్టా రెడ్డి<br>శ్రీ జి. వెంకట శేషు<br>శ్రీమతి ఎ. ఉమా మాధవ రెడ్డి<br>శ్రీమతి వంగా గీతా విశ్వనాథ్ |
| కార్యదర్శి | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ కె. సత్యనారాయణ రావు<br>శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ వి. నరసింహాచార్యులు<br>శ్రీమతి టి. సుశీల<br>శ్రీ ఎం. విజయ రాజు<br>శ్రీ వి. రమేష్ కుమార్ |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ పి. వి. సుబ్బారెడ్డి<br>శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గా ప్రసాద్<br>శ్రీ కె. రాజ్ కుమార్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి ఎ. చంద్రభాగ<br>శ్రీమతి వి.ఎన్. ప్రసన్న కుమారి<br>శ్రీమతి ఆర్. వనితా రాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా.( శ్రీమతి) వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవ రావు<br>శ్రీ కె. వెంటేశ్వర రావు<br>శ్రీ డి. జగన్ మోహన్ రావు<br>శ్రీ బి. ప్రభాకర రావు<br>శ్రీమతి కె. భారతి<br>శ్రీమతి డి. విజయ కుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

-------------

ఆంధ్రప్రదేశ్ శాసన సభ చర్చలు

అధికార నివేదిక

( 13వ శాసన సభ )

(12వ సమావేశపు నాల్గవ సమావేశము : మొదటి రోజు)

సోమవారము, ఫిబ్రవరి 10, 2014

సభ ఉ. గం.10.08 ని.లకు ప్రారంభమైనది

(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

----------

## విషయ సూచిక

1. సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు
2. 2013–14 సంవత్సరానికి వ్యయపు అనుబంధ అంచనాలు సమర్పణ
3. 2014–15 సంవత్సరపు వార్షిక ఆదాయ – వ్యయ పట్టిక (ఓట్–ఆన్–అక్కౌంట్) బడ్జెట్ సమర్పణ (అనుబంధం–1 (తెలుగు, ఇంగ్లీషు)

-------

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

సోమవారం, ఫిబ్రవరి 10, 2014.

(సభ ఉదయం గం. 10.08 ని.లకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

## సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు

**MR. SPEAKER: All Papers slated in the agenda are deemed to have been laid on the Table of the House.**

1) A copy in each of the Annual, Audit Reports of the Andhra Pradesh Urban Finance and Infrastructure Development Corporation Limited, for the years 2007-2008, 2008-2009 and 2009-2010, as required under Section 619-A (3) of the Companies Act, 1956, along with reasons for the delay. (CDs already circulated on 30-01-2014).

2) A copy of the 49th Annual Report and Accounts for the Andhra Pradesh Mineral Development Corporation Limited, for the year ended 31st March, 2010, as required under Section 619-A (3) of the Companies Act, 1956. (CDs already circulated on 30-01-2014).

## 2013-14 సంవత్సరానికి వ్యయపు అనుబంధ అంచనాలు సమర్పణ

**MR. SPEAKER: Supplementary Estimates for the year 2013-2014, deemed to have been presented to the House.**

**THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**
**DEMANDS FOR GRANTS FOR FURTHER EXPENDITURE**
**IN THE YEAR 2013-14**

| Demand Number | Service and Purpose | Sum not exceeding ₹ |
|---|---|---|
| II. | Governor and Council of Ministers | 25,00,000 |
| III. | Administration of Justice | 1,35,70,000 |
| IV. | General Administration and Elections | 196,57,92,000 |
| V. | Revenue, Registration and Relief | 2694,80,32,000 |
| VI. | Excise Administration | 9,000 |
| VII. | Commercial Taxes Administration | 1316,73,000 |
| VIII. | Transport Administration | 18,06,00,000 |
| IX. | Fiscal Administration, Planning, Surveys and Statistics | 501,31,42,000 |
| X. | Home Administration | 103,95,90,000 |
| XI. | Roads, Buildings and Ports | 589,75,07,000 |
| XII. | School Education | 367,71,97,000 |
| XIII. | Higher Education | 123,61,81,000 |
| XIV. | Technical Education | 34,15,47,000 |
| XV. | Sports and Youth Services | 11,39,91,000 |
| XVI. | Medical and Health | 298,21,67,000 |
| XVII. | Municipal Administration and Urban Development | 209,13,20,000 |
| XVIII. | Housing | 883,74,00,000 |
| XIX. | Information and Public Relations | 127,46,64,000 |
| XX. | Labour and Employment | 83,13,10,000 |
| XXI. | Social Welfare | 323,73,25,000 |
| XXII. | Tribal Welfare | 257,14,03,000 |
| XXIII. | Backward Classes Welfare | 1077,40,75,000 |
| XXIV. | Minority Welfare | 129,98,06,000 |
| XXV. | Women, Child and Disabled Welfare | 121,70,93,000 |
| XXVII. | Agriculture | 507,70,14,000 |
| XXVIII. | Animal Husbandry and Fisheries | 22,32,66,000 |
| XXIX. | Forests, Science, Technology and Environment | 4,17,67,000 |
| XXX. | Cooperation | 3,53,000 |
| XXXI. | Panchayat Raj | 532,65,12,000 |
| XXXII. | Rural Development | 587,31,46,000 |
| XXXV. | Energy | 988,55,32,000 |
| XXXVI. | Industries and Commerce | 63,08,07,000 |
| XXXVII. | Tourism, Art and Culture | 30,45,50,000 |
| XXXVIII. | Civil Supplies Administration | 395,55,16,000 |
| XXXIX. | Information Technology and Communications | 28,22,00,000 |
| XL. | Public Enterprises | 3,00,000 |
| | **TOTAL** | **11327,88,57,000** |

## 2014-15 సంవత్సరపు వార్షిక ఆదాయ-వ్యయ పట్టిక (ఓట్-ఆన్-అక్కౌంట్)

## బడ్జెట్ సమర్పణ

MR. SPEAKER: Now, I will request the Hon'ble Minister for Finance to present the Vote on Account Budget for the year 2014-2015.

**(గౌరవ ఆర్థిక శాఖామాత్యులు శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి 2014-2015 ఆర్థిక సంవత్సరపు ఓట్-ఆన్-అక్కౌంట్ బడ్జెట్‌ను శాసనసభకు ఉ. 10.08 గంటలకు సమర్పిస్తూ చద వడం ప్రారంభించారు) (సంక్షిప్తంగా)**

శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిః (ఆర్థిక శాఖ మంత్రి),

గౌరవనీయ అధ్యక్షా!

- 2014-15 సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ **ఓట్-ఆన్-అకౌంట్ బడ్జెట్‌ను** సమర్పిస్తున్నాను.
- రాష్ట్ర శాసన మండలిలో వరుసగా 4వ సారి బడ్జెటును ప్రవేశ పెట్టగలడం ఒక వరంగా భావిస్తున్నాను.
- న్యూఢిల్లీలో జరిగిన ఇండియా టుడే పత్రిక వారి **"స్టేట్ ఆఫ్ ది స్టేట్స్"** సమావేశం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి **"పరిపాలనా పరంగా అత్యుత్తమ రాష్ట్రంగా"** అవార్డును ప్రదానం చేయడాన్ని గౌరవనీయ సభ దృష్టికి తెస్తున్నాను.
- సమర్థవంతమైన పనితీరుకు గుర్తింపుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి INSTITUTE OF COMPETETIVENESS మరియు **'మింట్'** వ్యాపార పత్రికల వారి ప్రతిష్ఠాత్మకమైన అవార్డు లభించింది.
- రాష్ట్రంలో షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల వారి అభివృద్ధిని వేగిర పరచేందుకు ఉద్దేశించిన **"ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డు కులాల ఉపప్రణాళిక మరియు గిరిజన ఉపప్రణాళిక ఆర్థిక వనరుల (ప్రణాళిక, కేటాయింపులు, వినియోగం) చట్టం, 2013"** ను అమలులోకి తీసుకురావడమైనది.

- 2014-15 వార్షిక ప్రణాళిక మొత్తంలో 16.20 శాతం నుంచి 16.41 శాతం (SCSP) మరియు 6.60 శాతం నుంచి 6.99 శాతం (TSP) లకు పెంచుతున్నాం. ఇది 2011 జనాభా లెక్కల ప్రకారం మొత్తం జనాభాలో ఎస్.సి., ఎస్.టి వర్గాల నిష్పత్తికి అనుగుణమైన నిర్ణయం.

- **ఆంధ్రప్రదేశ్ బంగారు తల్లి బాలికా ప్రోత్సాహక సాధికారత చట్టం, 2013ను** అమలులోకి తీసుకువచ్చాం. 2013, డిసెంబర్ చివరినాటికి బంగారు తల్లి పథకం కేంద్ర రిజిస్ట్రీలో నమోదు అయిన మొత్తం లబ్దిదారుల సంఖ్య 1,59,163గా వుంది. వీరిలో 98,509 మంది లబ్దిదారులకు, తొలి ఆర్థిక ప్రోత్సాహకంగా తలసరిన 2500 రూపాయల చొప్పున, మొత్తం 24.63 కోట్ల రూపాయలను ప్రభుత్వం అందజేసింది.

- **రాష్ట్ర తలసరి ఆదాయం 78,564 రూపాయలుగా ఉంది. 2004-05లో రాష్ట్రంలో 29.9 శాతంగా ఉన్న పేదరికస్థాయి 2011-12కు 9.2 శాతానికి తగ్గింది.**

- **"కృషి కర్మాన్ అవార్డును"** గెలుచుకోవడం ద్వారా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముతక ధాన్యాల ఉత్పత్తిలో దేశంలోనే అగ్రగామిగా ఎంపిక అయింది. **"ఆగ్రో ఫారెస్ట్, అంతర్జాతీయ సమావేశం"** ప్రారంభోత్సవాల సందర్భంగా, మన దేశ అధ్యక్షుని చేతులమీదుగా ఈ అవార్డును మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు అందుకోనున్నారు.

- **'ఇందిర జలప్రభ' (ఐ.జె.పి)** పథకం ద్వారా పనులను ప్రారంభించేందుకు 3.2 లక్షల ఎకరాలను గుర్తించడం జరిగింది. ఎస్.సి. / ఎస్.టిలకు చెందిన 1.32 లక్షల ఎకరాల బంజరు భూములను సాగులోనికి తేగలిగాము.

- **'పావలా వడ్డీ పథకం'** - **'వడ్డీలేని రుణాలు'** : 2009-10 నుంచి డిసెంబర్, 2013 వరకు ఈ కార్యక్రమం క్రింద, 8.97 లక్షల స్వయం సహాయక బృందాలకు, రాష్ట్ర ప్రభుత్వం 2659 కోట్ల రూపాయలను పంపిణీ చేసింది.

- **'స్త్రీ నిధి సహకార రుణ సొసైటీ'**: 2013 డిసెంబరు చివరి నాటికి 1.99 లక్షల స్వయం సహాయక బృందాలకు చెందిన 7.78 లక్షల సభ్యులకు 1302 కోట్ల రూపాయలను అందజేసాము.

- **'ఇందిరమ్మ పచ్చ తోరణం'**: భూమిలేని ఎస్.సి, ఎస్.టి కుటుంబాలకు, సుస్థిర జీవనోపాధిని కలగజేయడానికి మేము ఈ పథకాన్ని ప్రారంభించాము.

- **'అమ్మ హస్తం'**: తెల్ల రేషన్ కార్డుదారులకు, నెలవారి 110 రూపాయల పొదుపును కల్పించేందుకు, గత సంవత్సరం ఉగాది పండగ నుంచి, మా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభించింది.

- **'మన బియ్యం'**: ఒక జిల్లాలో సేకరించిన బియ్యాన్ని, అదే జిల్లాలోని రేషన్ కార్డుదారులకు, **'మన బియ్యం'** పేరిట చౌక ధరల దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్నాం.

- జాతీయ ఇ-గవర్నెన్స్ ప్రణాళికకు సంబంధించిన **ఇ-బిజ్** (e-Biz) ప్రాజెక్టు ఆధ్వర్యం క్రిందకు **ఏకగవాక్ష వ్యవస్థను తీసుకువచ్చిన అగ్రగామి రాష్ట్రంగా** ఆంధ్రప్రదేశ్ వుంది.

(అంతరాయం)

(తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి చెందిన కొంతమంది సభ్యులు నల్ల బ్యాడ్జీలను ధరించి "ఇదేమి సభ, ఇదేమి సభ, సీమాంధ్ర సభ సీమాంధ్ర సభ", "మాకొద్దు, మాకొద్దు సీమాంధ్ర సభ మాకొద్దు", "ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, సీమాంధ్ర రాజ్యం", "స్పీకర్‌గారి, ముఖ్యమంత్రిగారి పక్షపాత వైఖరి నశించాలి", "జై తెలంగాణ, జై జై తెలంగాణ" అంటూ పోడియాన్ని చుట్టిముట్టి నినాదాలు చేయసాగారు)

- నెల్లూరు జిల్లాలోని **దుగ్గరాజుపట్నంలో** మరో ప్రధాన నౌకాశ్రయం ఏర్పాటు చేయ బడుతుంది.

- హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలు, వాటి పరిసర ప్రాంతాలలో, **202 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో 'ఇన్‌ఫర్‌మేషన్ టెక్నాలజీ ఇన్‌వెస్ట్‌మెంట్ రీజియన్ (ITIR)** ను అభివృద్ధి చేయడం, ద్వితీయ శ్రేణి నగరాలలో (TIER-II) ఐ.టి. ఇన్‌క్యుబేషన్ టవర్‌ల నిర్మాణం ద్వారా, రాష్ట్రంలో ఐ.టి. రంగం ద్విగుణీకృత అభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం నూతన చొరవలను చేప ట్టింది.

- 'గేమింగ్, యానిమేషన్, మీడియా, ఎంటర్‌టైన్‌మెంట్' (GAME) రంగాన్ని ప్రోత్స హించేందుకై, రంగారెడ్డి జిల్లాలోని రాయదుర్గ్ వద్ద 'గేమ్ పార్క్' (GAME PARK) ను ఏర్పాటు చేస్తున్నాము.

- 'మీసేవ' ప్రాజెక్టుకు భారత ప్రభుత్వం **'గోల్డ్ ఐకాన్ నేషనల్ ఇ-గవర్నెన్స్ అవార్డ్'** ను ప్రదానం చేసింది.

➢ **'చిన్నారి చూపు'** కార్యక్రమం క్రింద కంటి సబంధిత శస్త్ర చికిత్సలకు సిఫార్సు చేయబడిన 5,112 మంది పాఠశాల వయసు పిల్లలలో 1599 మందికి ఉచితంగా శస్త్ర చికిత్సలు నిర్వహించగలిగాం.

(అంతరాయం)

(తెలుగుదేశం పార్టీకి చెందిన తెలంగాణ ప్రాంత సభ్యులు కొంతమంది పోడియం దగ్గరకు వచ్చి "రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్న స్పీకర్ తక్షణమే రాజీనామా చేయాలి", "రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తున్న ముఖ్యమంత్రి తక్షణమే రాజీనామా చేయాలనే" ప్లకార్డులను చేబూని, "జై తెలంగాణ, జై జై తెలంగాణ" అంటూ నినాదాలు చేయసాగారు)

➢ **'అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి'** పథకం క్రింద, షెడ్యూల్డ్ కులాలకు చెందిన పేద వి ద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం కోసం విదేశాలకు వెళ్ళగలిగేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించింది.

➢ **''రాజీవ్ విద్యా దీవెన పథకం''** క్రింద, 9, 10 తరగతులలో వున్న అర్హులైన షెడ్యూల్డ్ కులాల విద్యార్థులకు, ఉపకార వేతనాలను మంజూరు చేస్తున్నాం.

➢ **'రాజీవ్ యువ కిరణాలు'** క్రింద శిక్షణ ఇచ్చిన అనంతరం 6133 మంది గిరిజన నిరు ద్యోగ యువకులకు ఉపాధిని కల్పించాము.

➢ శిశు మరణాల రేటు (IMR), ప్రసూతి మరణాల రేటు (MMR) అధికంగావున్న, అలాగే పుట్టుకతో తగినంత బరువులేని శిశువుల సంఖ్య అధికంగా వున్న 182 ఐ.సి.డి.ఎస్. బ్లాకులలోని గర్భిణీ స్త్రీలు మరియు బాలింతల సంక్షేమం కోసం ప్రభుత్వం **"ఇందిరమ్మ అమృత హస్తం"** పథకాన్ని ప్రవేశ పెట్టింది.

➢ **'ఇందిరమ్మ హౌసింగ్':** ఇప్పటివరకు 22,377.66 కోట్ల రూపాయల వ్యయంతో 66.11 లక్షల గృహాల నిర్మాణాన్ని పూర్తిచేశాం. మరో 8.38 లక్షల గృహాలు వివిధ దశలలో ఉన్నాయి.

➢ **'రాజీవ్ యువ కిరణాలు మిషన్':** ఇప్పటికే 4.36 లక్షల మంది యువకులకు ఉపాధిని కల్పించగలిగాం. ఈ సంవత్సర కాలంలో మరో 3.60 లక్షల మందికి పైగా యువకులకు ఉపాధిని కల్పించడం కోసం చర్యలు చేపడుతున్నాం.

(అంతరాయం)

(ముఖ్యమంత్రిగారి, స్పీకర్‌గారి పక్షపాత వైఖరికి నిరసనగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి చెందిన కొంతమంది సభ్యులు మరియు అధికారపక్ష కొంతమంది తెలంగాణ ప్రాంత సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు)

- **జలయజ్ఞం:** 2004–05 నుంచి 2013–14 కాలంలో, భారీ, మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టుల క్రింద కల్పించిన సాగు సామర్థ్యం, **19.40 లక్షల ఎకరాల నూతన ఆయకట్టుగా** ఉంది. దీనితోపాటుగా, 3.96 లక్షల ఎకరాల మేర స్థిరీకరణ జరిగింది.

- త్వరితగతిన నిర్మాణ పనుల పూర్తికి, తద్వారా అదనపు సాగునీటి పారుదల సామర్థ్యం కల్పన కోసమూ నిర్మాణంలో ఉన్న 50 భారీ, మధ్యతరహా సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన పనులలో మేము ప్రాధాన్యతా క్రమాన్ని నిర్ణయించాము.

అధ్యక్షా, సభ ఆర్డర్‌లో లేని పరిస్థితిని గమనించి, ఓట్–ఆన్–అకౌంట్ బడ్జెట్‌కి సంబంధించిన వివరాలను తమద్వారా సభ ముందు ఉంచడానికి ప్రయత్నం చేస్తున్నాను.

**2012–13 అకౌంట్లు**

2012–13 సంవత్సరంలోని తుది లెక్కలను బట్టి రూ.1,128 కోట్ల రెవిన్యూ మిగులు తేలింది. 2012–13 సంవత్సరంలో ద్రవ్యలోటు రూ.17,508 కోట్లు. ఇది ఎఫ్.ఆర్.బి.యమ్. చట్టం నిర్దేశించిన పరిమితిలోనే ఉంది. ఇది జి.ఎస్.డి.పి.లో 2.35 శాతం.

**2013–14 సవరించిన అంచనాలు**

2013–14 సంవత్సరపు సవరించిన అంచనాల లావాదేవీలను బట్టి రూ.1023 కోట్లు రెవిన్యూ మిగులు సూచిస్తున్నది. ద్రవ్యలోటు రూ.24,487 కోట్లుగా అంచనా వేయడమయింది. ఇది జి.ఎస్.డి.పి.లో 2.87 శాతం.

**2014–15 బడ్జెటు అంచనాలు**

2014–15 ఆర్థిక సంవత్సరంలో రూ.1,83,129 కోట్ల వ్యయాన్ని ప్రతిపాదించడమయింది. దీనిలో ప్రణాళికేతరం క్రింద రూ.1,15,179 కోట్లు, ప్రణాళిక క్రింద రూ.67,950 కోట్లు వ్యయం కాగలదని అంచనా వేయడమైంది. రెవిన్యూ మిగులు రూ.474 కోట్లు ఉండగలదని అంచనా వేయడమయింది. ద్రవ్యలోటు రూ.25,402 కోట్లు ఉండగలదని అంచనా వేయడమయింది. ఇది జి.ఎస్.డి.పి.లో 2.60 శాతం.

అధ్యక్షా, ఈ బడ్జెట్‌ను సభవారి ఆమోదానికై ఈనాడు నేను సమర్పిస్తున్నాను. ఈ బడ్జెట్ సమర్పణ ప్రసంగం మొత్తాన్ని తమద్వారా సభ ముందు పెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాను. దయ చేసి మొత్తం బడ్జెట్ ప్రసంగ పాఠాన్ని అంతా కూడా శాసనసభ ముందు పెట్టడానికి అనుమతి వ్వాల్సిందిగా తమరిని నేను కోరుతున్నాను. (అనుబంధం –1 తెలుగు, ఇంగ్లీష్)

MR. SPEAKER: Our compliments to the Finance Minister for once again placing before the House the Vote-on-Account Budget. A copy of the same is Tabled in the House.

We will have a BAC Meeting at 10.30 AM today. I request the Hon'ble Members to kindly attend the BAC Meeting.

Now, the House is adjourned to meet again at 10:00 AM on Wednesday, 12.02.2014.

**(The House then adjourned at 10.21 AM to meet again at 10:00 AM, on Wednesday, the 12th of February 2014.)**